
# జైమిని Jaimini

**Astrological Bi-Linguval monthly e-magazine**

*(Available in 'Telugu' and 'English' languages)*

**June, 2018**



# Jaimini



## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English


**Founder Editor- Sampath kumar Medavarapu**

**Editor- Shanmukha Teli**

---

**Volume-1 ; Issue-12** **07-06-2018** **సంపుటి- 1సంచిక-12**

---


श्लो॥ दशा प्रबन्धेन विचिंतयेत् दृढम्

दृढेतरं चाऽष्टकवर्ग गोचरैः

दृढाऽदृढं योगवशेन चिंतयेत्

इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥

Dṛḍha karma can be Known by present **Daśā**

Adṛḍhakarmā by **Aṣṭakavarga-Gocāra** [Transit ],

Dṛḍhādṛḍhakarmā by **Yoga**.

Thus the micro level technique of the predictions.

---


**All published articles will become automatically copyrighted to the Jaimini Bi-lingual Monthly eMagazine Telugu & English, unless otherwise stated.**

# Jaimini

## Astrological Bi-lingual

## Monthly eMagazine

## Telugu & English

www.jaimini.org

sampathkumar57@gmail.com

Volume-1 ; Issue-12 June 2018

Editors-

Sampath kumar Medavarapu – Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh.K

3-YVLN Prasad

4-Chandrasekhar Rao.CH

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-Nirmala Devi.K

9-Dr. Sunadari Prakhya

10-Kamala Devi.N

11-Nanaji Patnaik

12-P.V.Ramana

CONTENTS

1- సంపాదకీయం- సంపత్ కుమార్ .M

2- జాతక సార సంగ్రహం-సంపత్ కుమార్.M

3- 53-दृष्टि दशा- Drushti Dasa

-Sampath kumar Medavarapu

4. నరేంద్ర మోడీ గారి జాతక విశ్లేషణ

( 2019 లో రాజకీయ భవిషత్)

సత్యా రావు.పి

# సంపాదకీయం

నమస్తే ! ఈ సంచికలో శ్రీ సత్యారావు వ్రాసిన రాజకీయ విశ్లేషణా వ్యాసం అందరినీ అలరిస్తుందని ఆశిస్తున్నాము. జైమిని విధానంలో అందరూ ఇతోధిక కృషి చేయగలరని భావిస్తున్నాము.

Sampathkumar57@gmail.com

**Swasti**

25-05-2018;

**Sampath kumar.M**

Un-published *5th Chapter* of "Upadesa Sutras"

This 5th Chapter taken from Sri Ravindra Bhgavat, which was came to his hands from

Sri Mathura Krishnamurthy Sastry garu and himself got from his Guru Sri Sripada Venkataramana Daivajna.

First time this 5th Chapter being coming in to light with "*Sampathkaree*" English translation



"*Sampathkaree*" English translation by Sampath kumar.M

5th Chapter in Jaimini "Upadesa Sutra"

Will be continued from next Issue.........

we regret for break of this serial.

# INDIA's Mahadasa From To

Saturn 1946-07-21 1965-07-21

Mercury 1965-07-21 1982-07-21

Ketu 1982-07-21 1989-07-21

Venus 1989-07-21 2009-07-21


Sun 2009-07-21 2015-07-21

Moon 2015-07-21 2025-07-21

Mars 2025-07-21 2032-07-21

Rahu 2032-07-21 2050-07-21

Jupiter 2050-07-21 2066-07-21


శ్రీ రాఘవభట్టు విరచిత
జైమిని సూత్రభాష్యమ్
( జాతకసార సంగ్రహం )
12 ఆయుర్దాయ దశలు - ఉదాహరణలతో
బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్ కుమార్
M.A సంస్కృతం
ప్రింట్ బుక్ కావలసినవారు
మోహన్‌పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరం - 533101.
ఫోన్ : 0883 - 2462565, సెల్ : 9032462565
వెల :
200/-

*Good Luck*

\

# గొట్టుముక్కల రాఘవభట్టు [ క్రీ॥శ॥ 1704 ]

## విరచిత

# జాతకసార సంగ్రహమ్ { ఆయుర్దాయ పరిచ్ఛేదమ్}

**గత సంచిక తరువాయి భాగం.................................**



ఏకైకస్య భాగస్య షట్ త్రింశద్దినాధికైక వత్సరాః। ఏవం ప్రకారేణ యావంతో భాగాగతాః తావంతో భాగానాం తత్తదనుసారేణ తత్తదాయుషో హ్రాసః కార్యః।

**తాత్పర్యం - హోరాదశ వివరించుచూ,ముందుగా ఆయుర్విషయ ముగా, విశేషము చెప్పబడుచున్నది. లగ్నమూ,హోరా లగ్నమూ చరరాశియై రెండింటిలోనూ ప్రథమ భాగమైనచో దీర్ఘాయువు. చివరిభాగమైనచో దీర్ఘాయువు ప్రారంభకాలం వరకూ ఆయువు వుండును. మధ్యభాగమైనచో సగటు కట్టవలయును. అదేవిధముగా, మధ్యమ-అల్పాయువునూ నిర్ణయించాలి.**

**ఒకరాశికి 30భాగలు; ఒక్కొక్క భాగకూ 1సం॥ 1మాసం 6 రోజులు ఏర్పడుచున్నవి. భాగ-కళ-వికళల ననుసరించి, గతించినది తీసివేసి, మిగిలిన సం॥ నె॥రో,ఆ ఆయుర్దాయ ఖండమునందు శుద్ధాయువు అగును.**

సంస్కృతమూలం - తదుక్త మఖియుక్తైః (వృద్ధకారికలు)

శ్లో॥ శతాయుః పూర్ణమామ్నాతం షట్షష్ఠిః మధ్యమాయుషః
త్రయః త్రింశద్భవేదల్పం తత్తన్మధ్యేఽనుపాతనమ్ ।
షడ్దినాని తథా మాసావత్సరస్యైక ఏవహి
ఏకైకభాగేహ్రీయేత విభజ్యేవంకళాస్వపి ।
స్థిరాద్యం మధ్యమం పూర్ణం తయోర్హీయేత పూర్వవత్
ద్వంద్వాద్యే పూర్ణమల్పాయుః పూర్వవచ్చక్రమాత్ క్షయః।
ఏవంస్థిరేచ ద్వంద్వేచ దీర్ఘమధ్యాల్ప జీవనమ్ - ఇతి.

**తాత్పర్యం - ముందు చెప్పిన దానికి కారికా ప్రామాణ్యము చూపబడు చున్నది. దీర్ఘాయువనగా=100 సం॥లు; మధ్యమాయువనగా = 66సం॥ అల్పాయువనగా = 33 సం॥లు జాతకుని జననకాల భాగలననుసరించి, ఆయా ఆయుః ఖండములో సగటు కట్టవలయును.**

**అల్పాయువు - 1 - 33 ; మధ్యాయువు 34-66; దీర్ఘాయువు 67-100 సం॥లుగా భావించాలి.**

సంస్కృతమూలం - లగ్నాదష్టమేశాభ్యాం ఆయుర్నిర్ణయ వేళాయాం కదాచిత్ రాహుకేత్వోరపి లగ్నాష్టమాధిపత్యం సంభవతి। తత్కదా సంభవతీతి చేదుచ్యతే। యదాశని రాహ్వోః మధ్యే శనిః కుంభేస్థితః రాహు రన్యత్ర

స్థితః తదారాహోరాధిపత్యమ్ । యదా ఉభయోరస్య క్షేత్రే వృత్తిత్వే, తదా గ్రహాంతరేణ యుక్తస్యాధిపత్యం । ఉభయోర్గ్రహయుక్తత్వే । అధికగ్రహయుక్తస్య గ్రహయోగ సమానత్వే బహువర్ష ప్రదస్య ఆధిపత్యం, ఉభయోర్మధ్యే ఏకస్య ఉచ్చస్థితిః, అన్యస్యాన్య క్షేత్రస్థితిః తదా ఉచ్చస్థిత గ్రహస్యైవాధిపత్యమే (జ్ఞేయం) రాహోర్ వృశ్చికముచ్చరాశిః కేతోఃస్య క్షేత్రం, కేతోరుచ్చం సింహ రాశిః ఏవం కేతోః స్వక్షేత్రం, కేతోఃఉచ్చం సింహరాశిః, రాహో స్వక్షేత్రం, ఏవం వృశ్చికే కుజేనసాకం బలాబలం నిశ్చిత్య కేతోరస్యాధిపత్యం నిర్ణేయమ్।

## రాహు-కేతువుల ఆధిపత్యం

తాత్పర్యం- లగ్న అష్టమాధిపతులచేత, ఆయువును నిర్ణయించు సందర్భములో, రాహు-కేతువులకు కూడా లగ్న-అష్టమాధిపత్యము వచ్చును. అది ఎట్లనగా-

ఎ - వృశ్చికమునకు - కుజ -కేతువులు అధిపతులు

బి - కుంభమునకు - శని, రాహువులు అధిపతులు

ఆధిపత్యము నిర్ణయించునపుడు ఈ క్రింది విషయములు పరిశీలించ వలయును.

1. వృశ్చికములో కుజుడు ఉండి, కేతువు ఇతర రాశులలో ఉన్నచో, కేతువునకు వృశ్చికాధిపత్యము వచ్చును.

2. కుజ కేతువులిద్దరూ, ఇతర రాశులలో ఉన్నచో, అధిక గ్రహముతో కలసినవానికి ఆధిపత్యము వచ్చును.

3. కుజ కేతువుల్దిరూ గ్రహములతో కలసి ఉన్నపుడు ఎక్కువ గ్రహము లతో కలసినవానికి ఆధిపత్యము వచ్చును. ఇద్దరూ సమానముగా గ్రహము లతో కలసి ఉన్నపుడు చర-స్థిర-ద్విస్వభావ రాశిబలమును పరీక్షించవల యును. ఇవి ఒకదానికంటే మరొకటి బలమైనవి. రాశి బలముకూడా సమానముగా ఉన్నచో, వారున్న రాశులలో ఏ రాశికి దశా సం॥లు ఎక్కువగా వచ్చునో ఆ రాశిలో ఉన్నవానిని అధిపతిగా తీసుకొనవలెను. ఇదికూడా సమానముగా వచ్చినచో, కేతువునే గ్రహించవలయును.

4. కుజ-కేతువులలో ఒకరికి ఉచ్చస్థితి కలిగి, మరొకరు ఇతర రాశిలో వున్నచో, ఉచ్చలో ఉన్న గ్రహమునే గ్రహించాలి.

**కేతువునకు కుంభం ఉచ్చరాశి వృశ్చికం = స్వక్షేత్రం**

**రాహువునకు సింహం ఉచ్చరాశి; కుంభం = స్వక్షేత్రం**

**ఇదేవిధముగా కుంభరాశికి,శని-రాహువులను పరిశీలించి కుంభాధిపత్యమును నిర్ణయించవలయును.**

**కుజకేతువులిద్దరూ కలసి, వృశ్చిక లగ్నమునకు ఇతర రాశిలో వున్నచో గ్రహబలమురీత్యా ఛాయాగ్రహమునే గ్రహించవలెను.**

తదుక్తమభియుక్తైః వృద్ధకారికాః

శ్లో॥ ద్వినాథక్షేత్రయోరేతన్నిర్ణయః కథ్యతేఽ ధునా
ఏకం స్వక్షేత్రగోఽ న్యత్ర పరత్రయదిసంస్థితః।
తదన్యత్ర స్థితం నాథం పరికల్ప్య దశాం నయేత్
ద్వావప్యన్యర్‌క్షగౌ తౌ చేత సగ్రహోబలవాన్ భవేత్ ।
గ్రహయోగసమానత్వే చింత్యం రాశివశాద్ బలమ్
రాశిసత్వే సమానత్వే బహువర్షప్రదో బలీ ।
ఏకస్స్వోచ్చగతస్త్వన్యః పరత్రయది సంస్థితః
(గ్రాహయేత్ స్వోచ్చరాశిస్థః ఖేటమన్యం విహాయవై)
ఏవం సర్వం సమాలోచ్య జాతస్యమృతి మాదిశేత్
ఇత్యేవం నిర్ణీతే ఆయుషి కక్ష్యావృద్ధి హ్రాసౌద్రష్టవ్యౌ ।

**తాత్పర్యం - ముందుచెప్పిన వృశ్చిక కుంభరాశులకు ఆధిపత్య ద్వయం గూర్చిన వివరణకు ప్రమాణముగా వృద్ధకారికలను పేర్కొనడం జరిగింది కనుక-మరల తాత్పర్యము అవసరములేదు.**

**ఆయువు నిర్ణయించిన పిమ్మట కక్ష్యా, వృద్ధి, కక్ష్యా హ్రాసములను చేయవలయును. దానికి అధికార సూత్రములు చెప్పబడు చున్నవి.**

సంస్కృత మూలం - తన్నిర్ణాయక సూత్రాణి శనౌ పాపే వా యోగ హేతౌ కక్ష్యా హ్రాసః। శని రాహుకేతూనాం లగ్నాధిపత్యేనవా, ఆయుర్యోగ కారకత్వే కక్ష్యాహ్రాసః । కక్ష్యా హ్రాసం నామ "ఆయుః పితృదినేశాభ్యా మిత్యాది రీత్యా పూర్ణాయుషి ప్రాప్తే మధ్యం (భవతి) మధ్యాయుషి ప్రాప్తే అల్పమితి।

అల్పాయుషి ప్రాప్తే అల్పాయురపిన । ఏవం కక్ష్యావృద్ధి రపి । అల్పేమధ్యం। మధ్యే పూర్ణమితి । కక్ష్యా నిర్ణయోజే ఇయః ।

2. న స్వర్ ర్క్షతుంగగే రాహు కేతు శనీనాం ఆయుర్యోగ హేతు భూతానాం స్వక్షేత్ర తుంగ వృత్తిత్యే కక్ష్యా హ్రాసో నేత్యర్థః ।

## కక్ష్యా వృద్ధి - కక్ష్యా హ్రాసం

**తాత్పర్యం : ఆయువు నిర్ణయించిన పిమ్మట కక్ష్యా వృద్ధి కక్ష్యా హ్రాసం చేయవలయును. కక్ష్యావృద్ధి అనగా, శుభగ్రహ సంబంధముచేత అల్పాయువు మధ్యమాయువుగా వృద్ధిచెందును. మధ్యమాయువు దీర్ఘాయువుగా వృద్ధి చెందును. కక్ష్యా హ్రాసమనగా, పాపగ్రహ సంబంధముచేత దీర్ఘాయువు, మధ్యమాయువగును, మధ్యమాయువు అల్పాయువగును. అల్పాయువు అల్పతరాయువగును.**

**కక్ష్యా హ్రాసమునకు జైమిని మహర్షి అధికార సూత్రం ఇట్లున్నది. 1. శనౌపాపేవా యోగహేతౌ కక్ష్యా హ్రాసః - అనగా శని వలన ఆయువు నిర్ణయించినపుడు, అనగా లగ్నాష్టమాధిపత్యములు శనికివచ్చి (రెంటిలో ఏదైనా) ఆయువు నిర్ణయిచినపుడు, కక్ష్యాహ్రాసము చేయవలయును. పూర్ణా యువు వచ్చినది మధ్యమాయువగును.మొ॥**

**ఆయుర్విషయములో శని-రాహు-కేతువులు స్వక్షేత్ర ఉచ్ఛస్థానము లందున్నపుడు కక్ష్యా హ్రాసము చేయరాదు.**

సంస్కృతమూలం - విపరీతమిత్యన్యే - కించిత్తేషాం ఉచ్చాది వృత్తిత్వే కక్ష్యావృద్ధిరిత్యాహుః । తదసంగతం । హ్రాసకారణానాం వృద్ధిహేతుత్వా సంభవాత్ । సౌరే కేవల పాప దృగ్యోగినిచ చ శనౌ పాపమాత్ర సంబంధే కక్ష్యాహ్రాసః। కక్ష్యావృద్ధి సూత్రాణి - పితృలాభగే గురౌ కేవల శుభదృగ్యోగ్ కక్ష్యావృద్ధిః । లేయ లాభగే గురౌ శుభమాత్ర సంబంధే కక్ష్యావృద్ధి రిత్యర్థః। రోగేశే తుంగే నవాంశవృద్ధిః భావాధిపే ఉచ్చరాశిస్థే ఏకరాశి దశావృద్ధిః। రాశివృద్ధి ర్నామ, అల్పాయుషాం యస్మిన్ రాశిదశాత్ సమాప్తిః । తద్రాశి సమాప్తిః। తదగ్రిమ రాశిదశాయాం భవతీత్యర్థః ।

## కక్ష్యా వృద్ధి

తాత్పర్యం : కొందరు ముందుచెప్పిన దానికి విపరీతంగా చెప్పారు. అనగా, శని-రాహు-కేతువుల వల్ల ఉచ్చ స్వక్షేత్రములో ఉన్నపుడు కక్ష్యా హ్రాసము చేయవలసిన అవసరం లేదు అనిచెప్పబడింది. దీనికి వ్యతిరేక ముగా, కక్ష్యా వృద్ధి చేయవలెనని కొందరు చెప్పుచున్నారు కానీ ఇది సరికాదు. ఎందుచేతననగా, హ్రాసమునకు చెప్పబడిన సూత్రము వృద్ధికి హేతువు కాజాలదు.

శనికి కేవలం పాప దృగ్యోగాది సంబంధమున్నచో కక్ష్యా హ్రాసము చేయవలయును.

అదేవిధముగా లగ్న-సప్తమములందు గురుడు ఉండి కేవలం శుభ దృగ్యోగాది సంబంధమున్నచో, కక్ష్యా వృద్ధి చేయవలయును. అదేవిధముగా జన్మలగ్నాత్ అష్టమాధిపతి ఉచ్చస్థితి పొందినచో, ఒక రాశి దశ వృద్ధిఅగును. రాశివృద్ధి అనగా, ఏ రాశి దశలో మరణము సంభవించునో, ఆ రాశియందు కాక అనంతర రాశి దశయందు మరణము కలుగుట, రాశివృద్ధి అనబడును.

సంస్కృత మూలం - అథ ప్రకారాంతరేణ ఆయుర్దాయోలిఖ్యతే ।

శ్లో॥ ధర్మేమోక్షే చిరాయుష్యం ధర్మేకామేచ మధ్యమం ।

ధర్మధనే చ స్వల్పాయుః ధర్మేధర్మే గతాయుషః ॥ అస్యార్థః లగ్నాత్ యచ్చతుర్థం తత్రకోణరాశయోః మోక్షనామానః। లగ్నాద్యః తృతీయం,తత్త్రి కోణరాశయో కామసంజ్ఞాః । లగ్నాద్యః ద్వితీయం తత్రకోణరాశయో అర్థ సంజ్ఞా। లగ్నంచ తత్త్రికోణ రాశయోర్ధర్మ సంజ్ఞాః। ఏవం జాతస్య యల్లగ్నం భవతి, తదారభ్య సర్వత్ర ధర్మార్థకామమోక్ష సంజ్ఞాః క్రమేణ ద్వాదశరాశిషు లభంతే.

## రెండవ, ఆయుర్నిర్ణయ విధానం

తాత్పర్యం - ఆయువు తెలుసుకొనుటకు రెండవ విధానము చెప్పబడు చున్నది. లగ్నమునుండి వరుసగా 4 రాశులు, ధర్మార్థకామ మోక్షరాశులు అనబడును. 1-5-9 ధర్మరాశులు, 2-6-10 అర్థారాశులు; 3-7-11 కామరాశులు; 4-8-12 మోక్షరాశులు అగును. ఈ విధంగా జన్మ లగ్నం నుండి ధర్మాది నిర్ణయం చేయాలి,అనంతరం -

సంస్కృత మూలం -

శ్లో॥ చంద్రాంశకం సమారభ్య ఘటికాభిస్తు పంచభిః । ఉదయాది వినాడీభిః ఆయుర్లగ్నం ప్రకల్పయేత్ అస్యార్థః- చంద్రః యస్మిన్నంశేవర్తతే, తదంశరాశి మారభ్య ఉదయాది జన్మకాల ఘటికాపర్యంతం పంచఘటికా ప్రమాణేన, ఉదయ చక్రవశేన యల్లగ్నం లభ్యతే తదేవాయుర్లగ్నమిత్యాచక్షతే। యస్మిన్నాయుర్లగ్నే సపాదఘటికా పరిమితాః అంశాః యావంతో అనుభూతాః తాన్ పూర్వోక్తం చంద్రాంశరాశిమారభ్య ఏకైకాంశస్య ఏకైకరాశిక్రమేణ గణనే జన్మ సమయస్య యల్లగ్నంభవతి । తం జ్ఞాత్వా ఆయుర్లగ్నే ధర్మే చతుర్థాంశ రాశౌ మోక్షే చిరాయుష్యం । ఆయుర్లగ్నే ధర్మే చతుర్థాంశ రాశౌ ధర్మే అల్ప తరం । ఇదముపలక్షణం । ఆయుర్లగ్నే అర్థేచతుర్థాంశ రాశౌ ధర్మేపూర్ణం । ఆయుర్లగ్నే అర్థే చతుర్థాంశ రాశౌ మోక్షే మధ్యం । ఆయుర్లగ్నే అర్థే చతుర్థాంశ రాశౌ కామే అల్పమ్ । ఆయుర్లగ్నే అర్థే చతుర్థాంశరాశౌ అప్యర్థే అల్పతరం। ఏవంకామమోక్షయోరపి తత్తచ్చతుర్థాది సంజ్ఞా వశేన పూర్ణాద్యాయుర్నిర్ణే యమ్।

**తాత్పర్యం - రెండవ విధానములో ఆయువు తెలుసుకొనుటకు 1. ఆయుర్లగ్నము ; 2. సపాదఘటికాలగ్నము అవసరము.**

## ఆయుర్లగ్న సాధన

జాతక చక్రములోచంద్రుడు నవాంశలో ఏరాశి యందున్నాడో ఒకచోట వ్రాసుకొనవలయును. పిమ్మట సూర్యోదయాది జననకాల సమయమును, రెండు గంటలకు ఒక లగ్నము చొప్పున చూసి జనన సమయమునకు ఎన్ని లగ్నములైనవో వ్రాసుకొనవలయును.

చంద్రుడున్న నవాంశ రాశినుండి, పైన చెప్పిన లగ్న సంఖ్యవరకూ లెక్కించగా ఏ రాశి వచ్చునో అదియే "ఆయుర్లగ్నము"

ఉదాహరణ- సంపత్ కుమార్ జాతకములో సూ॥ఆ జననకాల గంటలు 14.22 ఇది 8 లగ్నమైనది.

చంద్రుడు నవాంశలో వృశ్చిక మందున్నాడు, వృశ్చికం నుంచి 8వ రాశి మిథునం ఆయుర్లగ్నమైనది.

# సపాద ఘటికా లగ్నసాధన

ఆయుర్లగ్నమును 4 భాగములు చేయవలయును.ప్రతీ లగ్నప్రమాణము 5 ఘడియలు లేదా 2గంటలు; దీనిని 4 భాగములు చేయగా ఒక్కొక్క భాగమునకు 30 ని॥లు వచ్చును. జనన సమయము ఎన్నవ భాగములో పడినదోచూచి, అన్నవ సంఖ్యను చంద్రాంశ రాశినుండి లెక్కించగా వచ్చిన రాశి "సపాదఘటికాలగ్నము" అనబడును. ఘటికాలగ్నమును 4పాదములుగా విభజించి,నిర్ణయించుటచేత ఇది సపాదఘటికాలగ్నమని వ్యవహరింపబడుచున్నది.

ఉదాహరణ - సంపత్‌కుమార్ సూర్యోదయాదిజననకాల గంటలు 14-22, జనన సూ॥ ఉదయం5.31; జననకాలం రాత్రి 7.53=కనుక సూర్యోదయాది 14.22 ని॥లు. మిథునం ఆయుర్లగ్నములో 22 ని॥లు మొదటి భాగమైనది (ఒక్కొక్కభాగమునకు 30 ని॥లు) కనుక చంద్రాంశ రాశి వృశ్చికం నుండి లెక్కించగా, మొదటి భాగ వృశ్చికమే అయినది. కనుక సపాద ఘటికాలగ్నము=వృశ్చికము.


# ఆయుస్సాధన పట్టిక

ఈ క్రింది పట్టిక ద్వారా ఆయుర్లగ్నము - సపాదఘటికాలగ్నము రెండింటి ద్వారా సులభముగా ఆయుర్దాయము తెలుసుకొనవచ్చును.

| సపాదఘటికా లగ్నరాశి | | | | |
|---|---|---|---|---|
| | ధర్మ | అర్థ | కామ | మోక్ష |
| ఆయుర్లగ్నం-ధర్మం | అల్పతరం | అల్పం | మధ్యం | దీర్ఘం |
| ఆయుర్లగ్నం-అర్థం | దీర్ఘం | అల్పతరం | అల్పం | మధ్యం |
| ఆయుర్లగ్నం-కామం | మధ్యం | దీర్ఘం | అల్పతరం | అల్పం |
| ఆయుర్లగ్నం-మోక్షం | అల్పం | మధ్యం | దీర్ఘం | అల్పతరం |

సశేషం....

**300 ₹**


श्री सोमनाथ विरचिता
"ज्योतिष कल्पलता" जैमिनि सूत्रभाष्यम्
1-2-3 Chapters and 1st Quarter of 4th Chapter
Somantha's Sanskrit Commentary on "Jaimini Sutras"
[English Translation with Sanskrit Text]
By
Sampath kumar Medavarapu

# 53-दृष्टि दशा

## Drushti Dasa

Sampath kumar .M

श्लो॥अतः परं *दृष्टि दशां* ब्रवीमि सर्वत्र दृष्ट्या पदतोऽपि धीराः।
द्रष्टुः परस्माद्यदि खेट योगःपूर्वस्य राशेरपि हीनता स्यात्॥12-17
पद्क्रमादेवमिह प्रयोज्या फलानि सौम्यर्क्ष वशाद्वदन्ति।
शुभग्रहाणामपिसंयुतौ स्याद्योगस्तथा पापखगैर्विनाशः॥ 18
नीचे तथा *भोगिगृहे च मृत्युं* वदन्ति धीराः यवनाःपरत्र॥ 19

Meaning- Now i will explain “Drushti Dasa” {Aspect Dasa}.In this Dasa every Arudha sign will have the aspect, other signs are not.

For Example- Sampath Kumar.M; 8 Arudhas are like , as below mentioned.

If Arudha Asc is = Capricorn
2nd Arudha is =Aries
3rd Arudha is=Virgo
4th Arudha is =Leo
5th Arudha is=Capricorn
7th Arudha is=Taurus
9th Arudha is=Aquarius
10th Arudha is=Aquarius
11th Arudha is=Scorpio


These 8 signs are only have the aspect capability. Others are not.
Aspected planet is stronger than , un-aspected planet.
Dasa manner will be in “PadaKrama”
Results will be predicted on the basis of benefic sign posited planets.
If two or more benefic planets are joined in benefic signs, that Sign dasa will bestow the good results.Malefic planets will give loss and disappointment, debilitated planet and Rahu posited Sign will give death.


Ω


## నరేంద్ర మోడీ గారి జాతక విశ్లేషణ ( 2019 లో రాజకీయ భవిషత్)


**(ఖేట దశ విదానంలో)**

సత్యా రావు.పి




పై చక్రం లో AK – SAT, AmK – VEN, BK – MON, MK – JUP (R), PK – MAR, GK – MER, DK - SUN

ఖేట దశ :

ఖేట అంటే ఆకాశములో సంచరించు గ్రహము. అలాగని ఈ ఖేట దశ రవి, చంద్రాది గ్రహ దశలుగా ఉండదు కానీ ఖేటమును ఆధారం చేసుకొని అంటే గ్రహాన్ని ఆధారం చేసుకొని రాశిని నిర్ణయించి ఆ రాశి దశ నుంచి మిగిలిన తరువాత రాశి దశలు వస్తాయి అందు చేత గ్రహాని ఆధారం చేసుకొని రాశి దశలు చెప్పబడుతుంది కా బట్టి దీనిని ఖేట దశ అందురు.

ఈ **ఖేటదశ** నాలుగు రకములుగా చెప్పబడుతుంది.

1. రాశి చక్రములో బలవంతుడైన గ్రహము
2. చంద్రుడు నుంచి
3. ఆత్మకారకుడు నుంచి
4. బ్రహ్మ గ్రహము నుంచి

ఈ పై నాలుగు విధానాలలో ప్రామాణికంగా తీసుకోవాల్సినదీ బలవంతుడైన గ్రహము ఎ రాశిలో ఉంటాడో ఆ రాశి నుంచి ఈ ఖేట దశ ప్రారంభం అవుతుంది ఇది అనుభవంలో సరిపోతుంది.

రాశి చక్రములో సప్త గ్రహాలలో ఏ గ్రహమైన సరే స్వక్షేత్రం గాని ఉచ్చ స్తితి పొందినప్పుడు గాని ఆ గ్రహమున రాశి నుంచి ఖేట దశ ప్రారంభం అవుతుంది. ఒక వేళ జాతకుని జాతక చక్రములో ఏ గ్రహము ఉచ్చ స్థితిలో లేఖ పోయిన స్వక్షేత్రం లేక  పోయిన అప్పుడు ఆత్మా కారకుడు ఉన్న రాశి నుంచి ఈ దశ ప్రారంభం అవును. మిగిలిన పద్దతిలు అంత అచరణియమ కాదు. ఖేట దశలో దశా శషము అనేటువంటిది ఉండదు.

బలమైన గ్రహ నిర్ణయం ఉచ్చాలో గాని స్వక్షేత్రంలోగాని  ఉంటె ఆ రాశి నుంచి దశ మొదలవుతుంది ఒక వేళా రెండు రాశులలో రెండు గ్రహములో ఉచ్చాలో గాని స్వక్షేత్రం గాని ఉన్నట్లు అయితే ఏ గ్రహము ఇతర గ్రహముతో కలసి ఉంటె ఆ గ్రహము బలవంతం అవుతుంది అప్పుడు చర, స్తిర, ద్విస్వబావ రాశులును అనుసరించి బలనిర్ణయం చెయ్యాలి. తరువాత ప్రారంభ బేసి రాశి అయితే తరువాత దశలు క్రమముగా వరుసిగానే వచ్చిను. ఒకే వేళా సరి రాశి అయితే తరువాత  రాశి దశలు వెనుకకు వచ్చిను.  ఒక వేళా ఏ గ్రహము ఉచ్చ స్తితి లో లేక పోయిన స్వక్షేత్రములో లేక పోయిన  ఆత్మా కారకుడు ఎక్కడున్నదో అక్కడ నుంచి కేట దశ ప్రారంభం అవుతుంది.

వర్తమాన ఖేట దశ రాశికి కోణ స్తనాలు 1, 5 9 లో గాని పాప స్థానాలు 6, 8, 12 లో గాని గ్రహములు ఉంటె చాల శుభ ఫలితాలు ఇచ్చును.  కానీ వర్తమాన ఖేట దశ రాశికి 12 లో రాహువు మాత్రం మంచిది కాదు.

ఈ చక్రమునకు బుధుడు ఉచ్ఛ స్థితి సరి రాశి కావున ఖేట దశ ప్రారంభం కన్య నుంచి, కన్య సింహం కర్కాటకం మిధునం వృషభం మేషం మీనం కుంబం మకరం ధనుసు వృశ్చికం తుల ఇలా వెనుకకు వచ్చును.

**దశా క్రమము:**

| రాశి | ఆరంభం | సంవత్సరం | అంతం |
|---|---|---|---|
| కన్య | 17-9-1950 | +12 | 17-9-1962 |
| సింహ | 17-9-1962 | + 2 | 17-9-1964 |
| కర్కాటకం | 17-9-1964 | + 9 | 17-9-1973 |
| మిధునం | 17-9-1973 | + 4 | 17-9-1977 |
| వృషభం | 17-9-1977 | +10 | 17-9-1987 |
| మేషం | 17-9-1987 | + 8 | 17-9-1995 |
| మీనం | 17-9-1995 | + 2 | 17-9-1997 |
| కుంబం | 17-9-1997 | +10 | 17-9-2007 |
| మకరం | 17-9-2007 | + 6 | 17-9-2013 |
| ధనుస్సు | 17-9-2013 | + 3 | 17-9-2016 |
| **వృశ్చికం** | **17-9-2016** | **+ 12** | **17-9-2028** |
| తుల | 17-9-2028 | +11 | 17-9-2039 |

ప్రస్తుతం జాతకునికి వృశ్చిక రాశి దశ జరుగుతుంది - 17-9-2016 - 17-9-2028 వరకు.

| | | | |
|---|---|---|---|
| వృశ్చికం - వృశ్చికం | 17-9-2016 | + 1 | 17-9-2017 |
| తుల | 17-9-2017 | + 1 | 17-9-2018 |
| వృశ్చికం - కన్య | 17-9-2018 | + 1 | 17-9-2019 |
| సింహం | 17-9-2019 | + 1 | 17-9-2020 |

ప్రస్తుతం జాతకునికి ఆరుడ లాగ్నాత్ దశమంలో శని శుక్రులు (రాజ్యారుడాపతి) అనగా AK + AmK కలసిఉన్నరు ఇది ఒక రాజయోగము, పదవియోగము. 2019 ఎంనుకలుకు జాతకునికి వృశ్చికం – కన్య రాశి దశలో జాతకునికి పదవి యోగమునాకు అవకాసం కలదు. ఎందుకు అనగా ఆరుడ లాగ్నాతు లగ్నది పతి లగ్నములో ఉండుట దానకి ఏకాదశములో దార కారకుడు మరియు పద ప్రాప్తి కారకుడు DK రవి ఉండుట ఒకే యోగముగా చెప్పా వచ్చు. కాబట్టి **ఈ జాతకుడు ప్రధాన మంత్రి అయ్యే అవకాసము కలదు. కాని పూర్తీ కాలము పదవిలో కొనసాగాలేరు**